కూతురు ఎగిరి పడేంత ప్రమాదాన్ని అమెరికా నుంచి వెంట పెట్టుకొస్తుందని ఆయన ఏ మాత్రం ఊహించినా ఆఖరి క్షణంలోనయినా ఆ ప్రమాదాన్ని ఆపు చేసే వారేమో!

*　　*　　*

"ఐడోంట్ ఎడ్మయిన్ యువర్ డెసిషన్..." ఇండియాలో రజని చెప్పిన పాతచింతకాయ పచ్చడి డైలాగునే ఫెలోమినా ఇంగ్లీషులో ఏడిస్తే మండుకొచ్చింది శకుంతలకి. 'కేర్ జాట్'అనేసి నిర్లక్ష్యంగా తలెగరేసి కారు డ్రైవ్ చేసుకుంటూ ఒక్కతే వెళ్ళింది.

కేలిఫోర్నియా నగరంలో అతిలద్దిగా ఉన్న ఆమెయిన్ స్ట్రీట్‌లో ఓ భవనం ముందాగింది శకుంతల. ఓ క్షణం తన నిర్ణయం తాలూకు ప్రాస్ అండ్ కాన్స్ గురించి మరో మారు బేరీజు వేసుకుని 'రైట్' అనిపించి డేరింగ్‌గా అడుగు ముందుకు వేసింది.

—స్పెర్మ్ బ్యాంక్'లోకి!

"కృత్రిమ గర్భధారణ కోసం స్పెర్మ్‌ని రిజర్వ్ చేసి ఉంచే స్థానాన్ని స్పెర్మ్ బ్యాంక్ అంటారు. బ్లడ్ బ్యాంక్‌లో వివిధ రకాల గ్రూపుల రక్తాన్ని నిల్వ ఉంచి అవసరమైన వాళ్ళకి వాడతారు. ఆ ఉద్దేశ్యంతోనే కాలిఫోర్నియాలో మిలియనీరు 'రాబర్ట్ గ్రాహం' ఈ స్పెర్మ్ బ్యాంక్‌ను మొదలు పెట్టాడు. వివిధ రంగాల్లో గొప్పగా పేరు పొందిన మేధావుల 'వీర్యాన్ని' అక్కడ భద్ర పరుస్తారు. వివిధ స్థాయిల్లో ఉండే మేధావులకి 'కోడింగ్ ఉంటుంది. ఆ కోడ్ లేబుల్ తాలూకు వివరాల్ని చాలా భద్రంగానూ, గుప్తంగానూ ఉంచుతాయి—" ఆ రోజు లైబ్రరీలో చదివిన వివరాల్ని గుర్తుకు తెచ్చుకున్న శకుంతల తన కోరికని వెల్లడించింది. ఆ సంస్థ తాలూకు ఉన్నతాధికారితో ముఖా ముఖీ మాట్లాడింది. మొదట కాదన్నా శకుంతల బల వంతంమీద ఓ ప్రముఖుని 'స్పెర్మ్'ని వాళ్ళు ఎంతో ఎక్కువ ధరకి విక్రయించారు.

ప్రాసెసింగ్‌లో లిక్విడ్ నైట్రోజెన్‌తో సాలిడ్ స్టేట్‌కు వచ్చిన స్పెర్మ్‌ని చిన్నచిన్న కేప్స్యూల్స్ రూపంలో హేండ్‌బేగ్‌లో వేసుకుని వివరాలు పూర్తిగా నోట్ చేసుకుని 'చెక్' మీద సంతకం చేసింది. కానీ ఆక్షణంలో తన నిర్ణయం ఈ దేశాన్ని ఎంత ప్రమాదానికి గురి చేస్తుందో ఊహిస్తే ఆ కేప్స్యూల్స్‌ని అమెరికా దాటకముందే గాల్లోకి విసిరేసేది. కాని సృష్టికి ప్రతి సృష్టి చేయాలనుకునే శకుంతలకి ఆ విషయంలో అణుమాత్రం ధ్యాసలేదు—అసలా ఊహేరాలేదు.

ఆరు తిరగమడితే తొమ్మిది!

*　　*　　*

ఆ ఉదయం—

విశాఖలో సముద్రుడి అలలు ఒకటొకటిగా యధా ప్రకారమే తరుముకుంటున్నాయి...సిటీ బస్సులు...ఎక్కిదిగే బస్సుల ప్రయాణాలు...దుమ్ముర్రోడ్లు...అంతా మామూలే—అందుకు భిన్నంగా ఓ చిన్ని ప్రమాదం అతి నిశ్శబ్దంగా డాబా గార్డెన్స్ దగ్గర్లోని ఆ భవంతిలో అతి సున్నితంగా జరిగి పోతోంది.

—కళ్ళ ముందు నిలువెత్తు అద్దంలో తన రూపాన్ని తనే చూసుకుని గుండె బ్రద్దలయ్యేలా నవ్వుకుంది శకుంతల!

కుడి బుగ్గ మీది అంతలావు కాయలా ఉబ్బుగా...కంటి రెప్పల్లో కొట్టొచ్చినట్టు కన్పించే తేడా..గోజ్జా గీస్తేనేగానీ ఆగక తామర తంపరలా అచ్చం మగాడికి మల్లే మూతి మీద మొలుచుకొచ్చే గడ్డం—మీసాలూ... ఐదడుగుల ఎత్తూ...అచ్చం ఆడతనాన్ని సూచించే బిగువైన అవయవ సంపదా...బొగ్గులో నూనె కలిపిన వర్ణంలోని వింత మెరుపూ...ఎర్రని కళ్ళూ—తనకు తానే నిద్రలేచిన తోడేలులా అన్పించి కెవ్వుమంది.భయంతో గుండెల్ని అదిమి పట్టుకుంది: భయం బాధలోకీ ఆ బాధ కసిలోకీ మారింది. ఆడా మగా కాని తన రూపాన్ని సృష్టించిన భగవంతుడితో సవాల్ చేసేలా మనసు ఫక్కుమంది.

తన ఈ రూపం ఎన్ని వేలసార్లు తనని పరిహసించి ఈ లోకం పగల బడి నవ్వేలా చేసింది...బయట తిరగడానికి మొదట్లో భయపడే తను ర్రానాను రాటు తేలిపోయి తిరుగుబాటుగా నవ్విన వాళ్ల గూబ పగల గొట్టేది. అలంకరణతో కాస్త అనాకారి తనాన్ని మరుగున పడేయడానికివ్యర్థ ప్రయత్నం చేసేది. నాన్న...తన రూపాన్ని చూసీ ఎలా ప్రేమగా దగ్గరకి తీసేవాడో...కాకి పిల్ల సామెత నిజమేనా?

నవ్వు—నరాలు అణువణువులోనూ తరంగాలై ఫెటేల్మని ఉబికి ఉబికి ఈ సమాజం మీద ఎగరేసిన తిరుగుబాటు బావుటాలా కసిగా నవ్వు!

చూపుడు వేలికీ బొటన వేలికీ మధ్య 'కేప్స్యూల్' మెత్తగా కదుల్తోంది. ట్యూ బీ ఆర్ నాట్టూ బీ...

గోడ గడియారం పదిన్నర కొట్టింది.

శకుంతల రెడీగా అయింది. మెత్తని కుషన్ బెడ్ మీద అంతకంటే మెత్తగా తన చేతిలోని పరికరంతో ఆ కేప్స్యూల్‌ని తన 'సృష్టిభాగం'లోకి దింపేసింది. ఓ నిముషంపాటు ఊపిరి స్తంభించింది. చెమటతో శరీరం ముద్దయి పోతోంది. టెన్షన్...పాప పుణ్యాల సంధి గీత మించి...దూకేసింది.

కేప్స్యూల్ తనలో భాగమై పోయింది!

ఈ తతంగం తాలూకు ఛాయా మాత్రపు ఆలోచనైనా లేని అరవయ్యేళ్ళ ముసలి తండ్రి పక్షవాతంతో పక్కగదిలో నిద్ర పోతున్నాడు.

సరీగ్గా అరగంట తర్వాత—

శకుంతల లేచి నిలబడింది. శరీరం అంతా ఓ విచిత్రమైన ఫీలింగ్‌తో గగుర్పొడిచింది. ఓ వింతైన ఎక్సయిట్‌మెంట్ తాలూకు వైబ్రేషన్ అది!

అప్రయత్నంగా మనసు తను నమ్మని, తను ద్వేషించే, తను దూషించే భగవంతుణ్ణే తలచుకుంది.

"ఈ 'నిశ్శబ్దం' నీకూ నాకూ మధ్యే ఉండనీ...భగవాన్"!

*　　*　　*

కర్మ ఫలాన్ని మనిషి అనుభవించక తప్పదు. అది సాధారణం — కానీ స్వయం కృతంగా 'ఖర్మ చరిత్ర' రాసుకుంటే అది అసాధారణం. సాధ్య సాధ్యాల మధ్య సంభవిస్తుందా అన్న ప్రమాదం రెండ్నెల్లకి అనుమానమై మూడ్నెల్లకి పెనుభూతమై 'కన్‌ఫర్మ్' అయింది.

లేడీ డాక్టరు ఆ మాట చెప్పగానే హుషారుగా ఈల వేద్దామన్నంత ఆవేశం వచ్చింది శకుంతలకి. అప్పటికే ఆ ఆనందం పంచుకో తగ్గ అర్హత ఉన్న ఒంటరి స్నేహితురాలు రజని పెళ్ళయి జంట పిట్టతో తుర్రుమంది.

ఆ రాత్రి నిలువుటద్దం ముందు పొత్తికడుపును ఆప్యాయంగా నిమురుకుంది. ఏదో అనిర్వచనీయమైన్న భావం జరజరా పాకి శరీరం పులకరించింది. తనలో తనే నిశ్శబ్దంగా దాచుకున్న ఈ రహస్యం ఆయుష్షు యింకా ఏడునెలలు!



